మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 04-10-2025 | సంపుటి : 14 | సంచిక :118 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 04-10-2025 | Volume :14 | Issue:118 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు కీలకం



హైదరాబాద్, అక్టోబర్ 03 (నమస్తే హైదరాబాద్) కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక రిఫార్మ్స్ తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ (శుక్రవారం) హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కె.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం

2లో

## ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, అక్టోబర్ 03 (నమస్తే హైదరాబాద్) బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో పార్టీలన్ని ప్రచార కార్యక్రమాలతో బిజీగా ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈసారి బిహార్ అస్లెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ కూడా పోటీ చేస్తున్నారు. జన సూరజ్ పార్టీ స్థాపించిన ఆయన ఎన్నికల బరిలోకి దిగారు. బిహార్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలతో బిజీగా ఉన్న ప్రశాంత్ కిషోర్.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద సంచలన ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా మరోసారి రేవంత్ రెడ్డి మీద విరుచుకుపడ్డ ప్రశాంత్ కిషోర్.. తెలంగాణ వచ్చి మరీ రేవంత్ రెడ్డిని ఓడిస్తానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వివరాలు..గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిహార్ ప్రజల గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో సందర్భం దొరికిన ప్రతిసారి.. రేవంత్ రెడ్డి మీద ఫైర్ అవుతూనే ఉన్నారు ప్రశాంత్ కిషోర్. బిహార్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున రేవంత్ రెడ్డితో ప్రచారం చేపించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. దీనిపై ప్రశాంత్ కిషోర్ స్పందిస్తూ.. బిహార్ ప్రజలను తక్కువ చేసి హేళనగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. తమ గడ్డపై అడుగు పెడితే తరిమి కొడతానని హెచ్చరించారు. తాజాగా ఓ జాతీయ మీడియాతో జరిగిన ఇంటర్వ్యూలో పీకే మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణకి వెళ్లి మరీ రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతానని సంచలన వ్యాఖ్యలు చేశాడు.

మోదీ, రాహుల్ గాంధీ ఎవరూ కూడా తన నుంచి రేవంత్ రెడ్డిని కాపాడలేరన్నారు ప్రశాంత్ కిషోర్. బీజేపీ, టీడీపీ ఇలా అన్ని పార్టీలు తిరిగి.. చివరకు కాంగ్రెస్ పార్టీలో చేరి.. అతి కష్టం మీద రేవంత్ రెడ్డి ఒకసారి ముఖ్యమంత్రి అయ్యారని ప్రశాంత్ కిషోర్ ఎద్దేవా చేశారు. మరోసారి తిరిగి గెలిచే సత్తా రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. అలాగే బీహార్ ప్రజల డీఎన్ఏ తెలంగాణ ప్రజల %ణచీూ% కంటే తక్కువ అంటూ చిన్న చూపు చూసిన రేవంత్.. ఢిల్లీ వచ్చి మరీ.. తనకు సాయం చేయాలంటూ మూడు సార్లు.. తనను ఎందుకు అడిగారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ, మోదీ ఎవరూ కూడా రేవంత్ రెడ్డిని తన నుంచి కాపాడలేరని స్పష్టం చేశారు. తెలంగాణ వచ్చి మీ రేవంత్ రెడ్డిని ఓడించి తీరతానని ప్రశాంత్ కిషోర్ ఈ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో బిహార్ ప్రజలను దూషిస్తూ రాజకీయాలు చేస్తున్నారని ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. తాము ఎవరి గురించి అయినా తప్పుగా.. తక్కువ చేసి మాట్లాడామా అని ఆయన ప్రశ్నించారు. బిహార్ ప్రజలు వారి పొలాల్లో పనులు చేస్తున్నారుగా... అలాంటి వారిని ఎందుకు తిడుతున్నారని ప్రశాంత్ కిషోర్ ప్రశ్నించారు. వారు బీహార్ ప్రజలను తక్కువ చేసి మాట్లాడితే... తాము తెలంగాణ ప్రజల గురించి మాట్లాడాల్సి వస్తుందని తెలిపారు.

## డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటి?

అక్టోబర్ 03 (నమస్తే హైదరాబాద్) ఈ నెల చివర్లో మలేషియాలో జరిగే ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం జరిగే అవకాశం ఉందని విదేశాంగ మంత్రిత్వ శాఖ (%వీజూూ%) శుక్రవారం తెలిపింది. ఈ శిఖరాగ్ర సమావేశం అక్టోబర్ 26-28 మధ్య మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరుగుతుంది.ఒక ప్రెస్ మీట్‌లో %వీజూూ% ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. %ూూజూూచీ% శిఖరాగ్ర సమావేశం జరగడానికి ఇంకా సమయం ఉందని, సంబంధిత సమాచారాన్ని సరైన సమయంలో పంచుకుంటామని, ఇద్దరు నాయకుల(ట్రంప్, మోదీ) మధ్య సమావేశం జరగవచ్చని సూచించారు. అలా జరిగితే అమెరికా అధ్యక్షుడు భారత దిగుమతులపై అదనపు సుంకాలను విధించిన తర్వాత ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య జరిగిన మొదటి సమావేశం ఇదే అవుతుంది.

ఆసియాన్ సదస్సుకు హాజరుకానున్న ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్టోబర్ 26 నుండి 28 వరకు కౌలాలంపూర్‌లో జరిగే ఆసియాన్, తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాలకు హాజరవుతారని మలేషియా భారత్‌కు తెలియజేసింది. ప్రధానమంత్రి మోదీ పర్యటనకు సంబంధించి అధికారిక ప్రకటన లేనప్పటికీ, సన్నాహాలు జరుగుతున్నాయి. ట్రంప్ ప్రయాణంపై అమెరికా కూడా వైట్ హౌస్ లేదా విదేశాంగ శాఖ నుండి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల రాలేదు.



## డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసుల ఉక్కుపాదం..




హైదరాబాద్, అక్టోబర్ 03 (నమస్తే హైదరాబాద్) డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులుఉక్కుపాదం మోపుతున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌లో డ్రగ్స్ గ్యాంగుల ఆటకట్టిస్తున్నారు పోలీసులు. నైజీరియా నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి హైదరాబాద్‌లో సప్లై చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నిరోజుల క్రితం గ్రిండర్ అనే గే డేటింగ్ యాప్ ద్వారా నైజీరియాకు చెందిన వ్యక్తి జియోఫ్రీ.. హైదరాబాద్‌లో డ్రగ్స్ సప్లై చేశాడు. అయితే, ఆ వ్యక్తి కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. భాగ్యనగరానికి డ్రగ్స్ ఎక్కడి నుంచి తీసుకువస్తున్నాడు.. ఎవరెవరికి ఇస్తున్నాడనే సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇందుకోసం ప్రత్యేక పోలీసు టీమ్ ను ఏర్పాటు చేశారు ఉన్నతాధికారులు. అనంతరం నిందితుడిని పట్టుకుని ఆట కట్టించారు హైదరాబాద్ పోలీసులు.అయితే, సదరు వ్యక్తి 2019లో ఫేక్ పాస్‌పోర్ట్‌తో ఐవరీ కోస్ట్ నుంచి నేపాల్‌లోకి ప్రవేశించాడు. అక్కడి నుంచి ఇండియాకు వచ్చాడు. ఢిల్లీ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్, బెంగుళూరులో సప్లై చేస్తున్నాడు సదరు నైజీరియన్. ఈ క్రమంలో ఆ వ్యక్తిని పట్టుకున్న పోలీసులు హైదరాబాద్ నుంచి తన సొంత దేశమైనా నైజీరియాకు పంపించారు. డ్రగ్స్ అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ జోలికెళ్లి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## జగ్గారెడ్డి షాకింగ్ కామెంట్స్



సంగారెడ్డి:అక్టోబర్ 03 (నమస్తే హైదరాబాద్) అంబేద్కర్ స్టేడియంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రావణ దహనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జగ్గారెడ్డి దంపతులు, టిపిసిసి సీనియర్ నేత జెట్టి కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని స్పష్టం చేశారు. తన భార్య నిర్మల సంగారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని తెలిపారు. పదేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని చెప్పారు. అదేవిధంగా యువతకు పిలుపునిస్తూ, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటికి బానిసలయి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. అంతేకాదు అతివేగంతో వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు



హైదరాబాద్, అక్టోబర్ 03 (నమస్తే హైదరాబాద్) దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మందు బాబులు భారీగా మద్యం కొనుగోలు చేశారు. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్టోబర్ ఒకటో తేదీన రూ.86 కోట్ల మద్యం సేల్స్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. అయితే

2లో

## హైదరాబాద్‌లో పర్యటించనున్న కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్..

**ఈ రోజు (శుక్రవారం) హైటెక్స్‌లో జరగనున్న జీటో కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ ఉదయం 11.30 గంటలకు ఆయన హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.**



హైదరాబాద్, అక్టోబర్ 03 (నమస్తే హైదరాబాద్) కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ రోజు (శుక్రవారం) హైటెక్స్‌లో జరగనున్న జీటో కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ ఉదయం 11.30 గంటలకు ఆయన హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 12 గంటలకు జీటో కనెక్ట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. 2.45 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టునుంచి ఆయన తిరుగు ప్రయాణం అవుతారు.

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుజరాత్‌లోని భుజ్‌లో జరిగిన దసరా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'సర్ క్రీక్ సెక్టార్‌లో పాకిస్తాన్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా తీవ్ర పరిణామాలు ఉంటాయి. చరిత్రతో పాటు భౌగోళిక పరిస్థితులు కూడా మారిపోతాయి. చర్చలతో పరిస్థితులు చక్కదిద్దడానికి చాలా ప్రయత్నించాం. పాకిస్తాన్ ఉద్దేశ్యాలు ఏంటో అర్థం కావటం లేదు. సర్ క్రీక్‌లో మిలటరీని దించింది. దీంతో పాక్ ఉద్దేశ్యం ఏంటో అర్థం అయిపోయింది' అని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు కీలకం: కిషన్‌రెడ్డి

చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలంటే అందరం కలసికట్టుగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు కిషన్‌రెడ్డి.కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్ కాబట్టి వేగంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో దీపావళి వెలుగులను పేదల ఇళ్లల్లో మోదీ నింపుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఫైర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. భారతదేశ ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు. దీని ద్వారా పెట్టుబడులు పెరుగుతాయని... ఇతరులకు ఉపాధి కలుగుతోందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.ప్రజలకు త్వరితగతిన న్యాయం దక్కాలని గత చట్టాలను రద్దు చేసి.. భారత న్యాయ సంహిత చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్ నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ప్రస్తుతం జరుగుతోందని వివరించారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు దేశంలో రావాలని రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు

అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపులు బంద్ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి. ఈ క్రమంలో దసరా, అక్టోబర్ 2 ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.


# ఉప్పల్ దసరా సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్



దసరా ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హాజరైన కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన రావణ దహన కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తిలకించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సరైన న్యాయం జరుగుతుందన్నారు.
అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలిచిన రోజుగా విజయదశమిని జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.




# దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, అక్టోబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దసరా పండుగను పురస్కరించుకొని కుటుంబ సమేతంగా హబ్సిగూడ వెలుగు గుట్ట కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చెడు ఆపై మంచి సాధించిన విజయానికి సంగీతం ఈ విజయదశమి పండుగ అని విజయదశమి పర్వదినాన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు,
అనంతరం ఆలయ కమిటీ వ్యవస్థాపక సభ్యులు గొరిగే మల్లేష్ వారి కుటుంబ సభ్యులు కార్పొరేటర్ గీత ప్రవీణ్ కి అమ్మవారి నవరాత్రుల్లో అలంకరించిన చీర, ప్రసాదాలు వేద పండితులతో ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి వారి ఇంటా ఘనంగా దసరా పండగ ఉత్సవాలు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** విజయదశమి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంట్లో దసరా పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.
గురువారం ఉదయం వారు కూకట్ పల్లి శ్రీ చిత్తారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వాహన పూజ చేశారు. సాయంత్రం కూకట్ పల్లి రామాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి తాండ్రపాపారాయుడు సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ధర్మధ్వజం (కాషాయ జెండా) ను ఎగురవేసి, అనంతరం షమీ పూజ (జమ్మి చెట్టు పూజ) లో పాల్గొన్నారు. తరువాత శ్రీ పట్టాభి సీతారాముల వారి దర్శనం గావించి, రావణ దహనం కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు,



అభిమానులను ఆత్మీయంగా ఆలింగనం (అలై బలై) చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, దసరా పండుగ అనేది చెడుపై మంచి విజయాన్ని సూచించే పండుగ. ఈ పండుగ మనకు ధర్మం, న్యాయం, నీతి విలువలను పాటించాలనే స్ఫూర్తిని కలిగిస్తుంది. సమాజంలో ఐకమత్యం, సోదరభావం మరింత బలపడాలని అందరికీ దసరా శుభాకాంక్షలు అని తెలిపారు.

# కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** దసరా పర్వదిన శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మా కాలనీ రామాలయం వద్ద గురువారం రాత్రి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆద్వర్యంలో దసరా పండుగ ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ హాజరవ్వడం జరిగింది. ఉత్సవాల్లో భాగంగా జమ్మిచెట్టుకు పూజ చేసి, బాణసంచా కాల్చి , రావణాసురుని బొమ్మ దహనం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విజయదశమి మీకు కొత్త విజయాలు, ఆనందాలు, ప్రేమలు, ఉత్సాహం తీసుకురావాలని, ఆ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు.
కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. డివిజన్ ప్రలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళు ,, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపుతో అంచనాలు తారుమారు

**నమస్తే హైదరాబాద్ :** స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడంతో జిల్లాలోని పలువురు నేతల తలరాతలు మారనున్నాయి. ఈ సారి ఎన్నికల బరిలో నిలిచే అవకాశమే లేకపోవడంతో నేతలంతా దూరందూరంగానే ఉంటున్నారు. గతంలో జడ్పిటీసీ, ఎంపిటీసీ, ఎంపీపీలుగా పని చేసిన నేతలంతా నిరాశతో కనిపి స్తున్నారు. మరి కొందరు నేతలు మండల స్థాయిలో ఉన్న పదవులకు మహిళల రిజర్వేషన్లు ఉన్న చోట వాళ్ల భార్యలను బరిలోకి దింపేందుకు ప్లాన్ చేస్తున్నారు. జిల్లాలో స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూసిన అనేక మంది నేతల పరిస్థితి రిజర్వేషన్లతో తారుమారయ్యింది. పోటీ చేసేందుకు అవకాశమే లేకుండా పోయింది. దీంతో రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పించడంతో జనరల్ స్థానాలు కరువయ్యాయి. దీంతో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ నాయకత్వానికి ఎక్కువగా ప్రాధాన్యత దక్కుతోంది. గత ఎన్నికల్లో ఎస్టీ రిజర్వుడ్‌గా.. గత ఎన్నికల్లో జిల్లాలో ఎస్టీ రిజర్వుడ్‌గా ఉన్న జడ్పీ పీఠం చైర్మన్ పదవి ఈ సారి బీసీ జనరల్‌కు దక్కడంతో చాలా మంది నేతలు పోటీ చేసేందుకు ఆసక్తి చూపినా జట్పీటీసీ స్థానాలు అనుకున్న స్థానాలు రిజర్వేషన్ దక్కకపోవడంతో ఆశలు ఆవిరవుతున్నాయి. గత ఎన్నికల్లో రెండు మాత్రమే బీసీలకు




ఎంపీపీ స్థానాలు కేటాయించగా తాజాగా ఈ సారి 5 స్థానాలకు చేరింది. జడ్పిటీసీ స్థానాలు మూడు ఉండగా ఈ సారి ఆ్నకు చేరింది. ముఖ్యంగా జడ్పి పీఠంపై ఆశలు పెట్టుకున్న బడా నేతలకు రిజర్వేషన్లు అనుకూలిం చకపోవడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్న చర్చ రాజీకయ వర్గాల్లో జోందుకున్నది. కానీ కొంత మంది బీసీ నాయకులకు సొంత మండలంలో బీసీ రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో వారు ఈ రిజర్వేషన్ ఉన్న మండలాల్లో పదవీ సాధించేందుకు ప్రయత్నాలు మొదలైనట్లు రాజకీయ నిపుణుల్లో చర్చ జరుగుతోంది. అయితే జిల్లాలోని కౌటాల, కాగజ్‌నగర్, కెరమెరి మండలాల్లో బీసీ జనరల్, రెబ్బెన, తిర్యాణి మండలాల్లో బీసీ మహిళ, లింగాపూర్‌లో జనరల్ మహిళ, సిర్పూర్(యూ)లో జనరల్ జడ్పిటీసీ స్థానాలు ఖరారు కాగా ఈ స్థానాల్లో గెలుపొందిన వారికే జడ్పి పీఠం దక్కనుంది. దీంతో ఈ మండలాల్లో కొందరు నాయకులు నాయకులు దృష్టి సారించారు.– చట్టబద్ధత లేకపోవడంతో.. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత లేకుండా పోయిది. దీంతో రిజర్వేషన్లు ఖరారు అయినా సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే కొంత మంది కోర్టునే ఆశ్రయించడంతో విచారణ చేపట్టిన హైకోర్టు అక్టోబరు 8వ తేదీకి వాయిదా వేసింది. దీంతో అందరి దృష్టి అక్టోబరు 8 పైనే పడింది. హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ కన్పిస్తోంది. ఒక వేళ బీసీ రిజర్వేషన్లు చెల్లవని తీర్పు వస్తే ..పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చే అవకాశం కన్పిస్తున్నది. అలాగే 42 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తే బీసీ రిజర్వేషన్లు తారుమారయ్యే అవకాశం లేకపోలేదు. దీంతో జనరల్ స్థానాలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వే షన్లు యథావిధిగానే ఉన్నా బీసీ రిజర్వేషన్లలో మార్పులు ఉంటాయన్న వాదనలు బలంగా విన్పిస్తున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతున్నది

**విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పాలకుర్తి నియోజకవర్గం లో గులాబి జెండా ఎగరవేయడం ఖాయం**

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని దసరా వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతుందన్నారు. బీసీల విషయంలో జీవో చెల్లదని తెలిసి బీసీల మెప్పు కోసం జీవో విడుదల చేసి ఎన్నికలకు పోతుందని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో గెలవమనే క్లారిటీ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి ఉందని దీంతో ఎన్నికలు పెట్టాలంటే జంకుతున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఇప్పటికే జిల్లాలు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. స్థానిక ఎన్నికల్లో విషయంలో సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అప్పుడప్పుడు ప్రకటనలు ఇస్తున్నారు తప్పితే ఏ మంత్రి ఎమ్మెల్యే ఎన్నికల విషయంలో మాట్లాడడం లేదన్నారు . కాంగ్రెస్ పార్టీ చేయించిన సర్వేలన్నీ వారికే వ్యతిరేకంగా వచ్చాయని అన్నారు. అబద్ధపు ఎన్నికల హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ముఖ్యంగా యూరియా కొరత రైతుల పాలిటి శాపంగా మారిందన్నారు.



ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ హామీలను రచ్చబండ వద్ద చర్చలకు పెట్టాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాలు అన్ని గ్రామ పంచాయతీలను బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగురవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల సీనియర్ నాయకుల ఎలా సుందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు, ఉప్పల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిల్లా యాదవ రెడ్డి, చింత సోమయ్య, సోమ నరసయ్య, గిరి యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండె రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు ,

# ఉప్పల్ లో అంబరాన్ని అంటిన దసరా సంబరాలు

**పల్లె వాతావరణం ఉట్టిపడేలా దసరా ఉత్సవాలుభారీగా తరలివచ్చిన పట్టణ ప్రజలు**

**పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**ఉప్పల్ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు సందడిగా జరిగాయి**









**ఉప్పల్, అక్టోబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ , కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, భూపతి రెడ్డి నర్సిరెడ్డి తదితరులు విచ్చేశారు.ఈ సందర్భంగా జమ్మి పూజ,రావణ దహనం తదితర కార్యక్రమాలు అతిథుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో ఉప్పల్ పట్టణ పెద్దలు, ప్రముఖులు

దుబ్బ నరసింహారెడ్డి, కందికంటి అశోక్ కుమార్ గౌడ్ , సల్ల రాజిరెడ్డి, పాశికంటి నాగరాజు, బజార్ జగన్నాథ్ గౌడ్ , బాకారం లక్ష్మణ్ , బోపనపల్లి సుధాకర్ రెడ్డి,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి , తెల్కల మోహన్ రెడ్డి , ఈగ అంజయ్య , బొమ్మగోని దాస్ గౌడ్ , లింగంపల్లి రామకృష్ణ , బజారు రామరాజ్ గౌడ్,బజారు పాండు గారు,పూజాల ప్రభాకర్ , మేకల రామకృష్ణ రెడ్డి,బూసం రఘునాథ్ రెడ్డి,ఈగ సంతోష్ ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి,ఆగం రెడ్డి,గౌరిగ ఐలయ్య గారు,దేవి రెడ్డి,మంద మురళి కృష్ణ రెడ్డి,గౌరిగే నాగేష్, వర్కల మదన్, సుంకు శేఖర్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దసరా మహోత్సవాల్లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్






**ఉప్పల్, అక్టోబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ కే.ఎల్.రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్ లో బెంగాలీ ఆనందో ఉత్సవ్ సంఘ్ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు ఘనంగా జరిగాయి , ముఖ్య అతిధిగా గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ గారు పాల్గొని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ బెంగాలీ ఆనంద ఉత్సవ సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనందదాయకంగా ఉందన్నారు. చెడుపై మంచిని సాధించిన ఉత్సవాలే దసరా సంబరాలు అని పేర్కొన్నారు. ఎప్పుడు చెడిపోయి మంచి గెలుస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్ముడి ఆశయాలు కొనసాగిద్దాం

**నమస్తే హైదరాబాద్** గద్వాల క్రైం : జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీ స్ కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతి, స్వాతంత్ర్య సమరయోధుడు భారత రెండో ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి 121వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో వారి చిత్రపటాల కు ఎస్పీ శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతిపిత మహాత్మాగాంధీ తన సిద్ధాంతైన సత్యం, అహింసాతో దేనినైనా సాధించవచ్చు అని నమ్మిన వ్యక్తి అని, సత్యాన్ని, అ హింసను పాటించడంలో ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే లాల్ బహుదూర్‌శాస్త్రి జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలచ్చి దేశానికి సైనికుల, రైతుల గొ ప్పతనాన్ని తెలియజేసిన వ్యక్తి అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతీ యువత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చింతలపేటలో ఎమ్మెల్యే బండ్ల నివాళి గద్వాల టౌన్, అక్టోబరు 3శాంతియుత సహజీవనం, దేశ సమగ్రత, సమై కృతలే లక్ష్యంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ 156వ జయంతిని పురస్కరిం చుకుని గురువారం పట్టణంలోని చింతలపేటలో గల దివంగత బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే పూ లమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్ర మంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, సాయిశ్యా మ్ రెడ్డి, నరహరి శ్రీనివాసులు ఉన్నారు.

# పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్లు దొరికిన వాళ్ళు ఫోన్ చేయగలరు

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** జనగాం నుండి బస్సులో దేవరుప్పుల వస్తుండగా పిరికేటి నవీన గత వారం క్రితం పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్లు పోవడం జరిగింది. ఇట్టి సర్టిఫికెట్లు దొరికిన వాళ్ళు సెల్ 7995944783 నెంబర్ కు ఫోన్ చేయగలరని ఆమె తల్లిదండ్రులు విన్నవించుకున్నారు.



# ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన గాధ శివ చౌదరి



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మరియు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి. కూకట్ పల్లి నియోజకవర్గం లో ప్రజలందరి సమస్యల పరిష్కారం,వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న టి పి సి సి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కృషి ఫలించాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సమృద్ధితో సుభిక్షంగా ఉండాలని భగవంతుని కోరుకున్న శివ చౌదరి ఈ కార్యక్రమంలో యువ నాయకులు హరి ప్రసాద్ నాయుడు, గోపి, ప్రతాపరెడ్డి, కోటిరెడ్డి, సురేష్ తదితరులు స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళు అర్పించిన సీఎం

**–సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, అక్టోబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** మాజీ మంత్రి దామోదర్ రెడ్డి గారిపార్థివ దేహానికి శుక్రవారం పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు.సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నివాళి అర్పించారు.అనంతరం దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# దొడ్లేరు లో వృద్ధాప్య పెన్షనర్ల ఆందోళన



**నమస్తే హైదరాబాద్):** క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామం లో వేలిముద్రలు తీసుకుని డబ్బులు ఇవ్వలేదని సచివాలయం ఉద్యోగిని శుక్రవారం గదిలో పెట్టి నిర్బంధించారు. సచివాలయం ముందు బెటాయించి వృద్ధులు పెన్షన్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. దొడ్లేరు గ్రామ సచివాలయంలో మనోజ్ విఏవో గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో యూరియా కట్టలు ఇప్పిస్తామంటూ పలువురి వద్ద డబ్బులు సేకరించినట్టు రైతుల ఆరోపణలు చేశారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి దసరా శుభాకాంక్షలు తెలిపిన నాచారం డివిజన్ నాయకులు



**ఉప్పల్, అక్టోబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** విజయదశమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాచారం డివిజన్ నాయకులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలిచిన రోజుగా విజయదశమిని జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, దాసరి కర్ణ, వాసు, ఈశ్వర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్త ప్రమోద్ తండ్రిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త ప్రమోద్ తండ్రి రమేశ్ అనారోగ్యంతో బాధపడుతున్న స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు



**ఉప్పల్, అక్టోబర్ 3 ( నమస్తే హైదరాబాద్)** ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించారు పల్లె వాతావరణం ఉట్టిపడేలా దసరా ఉత్సవాలు ఎంతగానో అలరించాయి.వెంకట్ రెడ్డి నగర్లి కాలనీ లో 2వ సారి బస్టాండ్ మైదానంలో రావణ దహనం, జిమ్మీ చెట్టు పూజ, పాలపిట్ట దర్శనం కార్యక్రమం నిర్వహించారు. దసరా సంబరాల్లో పాల్గొన్న ప్రతి ఆడపడుచుకు గాజులు, బొట్టు, చీరలు ఆకారపు అరుణ్ పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీలకతీతంగా పాల్గొన్న ఈ సంబరాలు పెద్దఎత్తున ప్రజలు హాజరై దసరా ఉత్సవాలను తిలకించారు.



# దసర ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిలుకా నగర్ లో ఘనంగా దసరా సంబరాలు

### -రావణ దహన కాండ - జమ్మి పూజ







**ఉప్పల్, అక్టోబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా సంబరాలు జరిగాయి. చిల్కానగర్ చౌరస్తాలో రావణ సంహారం మేళా నిర్వహించారు.
గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ దసరా ఉత్సవ సమితి స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అవుతుందిని అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తున్నా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారీ సంఖ్యలో పాల్గొన్నా ప్రజలు శ్రీరాముడి ఊరేగింపు, జమ్మి పూజ, ఆడపడుచుల ఆటపాటల మధ్యలో రంగు రంగుల బాణాసంచా వెలుగులతో ఎంతో ఘనంగా దసరా ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా చిల్కానగర్ కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శైలజ పాల్గొన్ని చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి రావణ సంహారం చేశారు. కార్యకమం అసాతం చూపరులను కన్నుతిపకుండా నడిచింది. చిల్కానగర్ వివేకానంద చౌరస్తా మొత్తం జనసంద్రంగా మారింది. స్థానిక పెద్దలు, యువకులు మాట్లాడుతూ గోనె శ్రీకాంత్ గారు ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజలందరీనీ ఒకచోట చేసి అందరం కలిసికట్టుగా సంఘటితంగా ఉండాలని ఉత్సవాల ప్రాముఖ్యతను మన సంస్కృతికి, సాంప్రదాయాలను ఉట్టిపడేలా ధర్మం యొక్క గొప్పతనం గురించి గోనె శ్రీకాంత్ తెలియజేస్తున్నారని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ... ప్రజాసమస్యలపై పోరాడుతూ తన వంతుగా పేద ప్రజలకు అండగా సహాసహాకారలు అందిస్తూ.. ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ చిల్కానగర్ అభివృద్ధి కోసం ప్రజల పక్షాన గోనె శ్రీకాంత్ పోరాడుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గోనె అంజయ్య ముదిరాజ్, బూరుగుల రమేష్ గౌడ్, దాసరి కృష్ణ, అంబటి జగదీష్ ముదిరాజ్, కొంపల్లి బాలరాజు ముదిరాజ్ , గంగిరెడ్డి గోపాల్ రెడ్డి, ముక్కాలు రామకృష్ణ, చాతరాసి సిద్ధిరాజు, ఆడెపు అంజయ్య, కొంపల్లి రవీందర్, దాసరి సిద్ధయ్య, జిన్నా లక్ష్మి నారాయణ, పైడిపాల సాయిలు, రామచంద్రర్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మా, గుర్రాల మల్లేష్, బొమ్మ రమేష్, సిక్కరి కృష్ణ ముదిరాజ్, అశోక్ చారి, తన్నీరు కొండల్ రావు, కంచర్ల అరవింద్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, గుర్రాల భీమ్మయ్య, తౌటి కృష్ణ ముదిరాజ్, కుమ్మరి దశరథ, శ్రీనివాస్ యాదవ్, కేశవులు, నలవేలి రఘు(శేఖర్), చెక్క శ్రీను, మహేందర్, రాజు, జైదు రమేష్ మాధవేని మమత, దొంతి ప్రభావతి పాల్గొన్నారు.

దసరా ఉత్సవ సమితి సభ్యులు మడిపడిగే శ్రీనివాస్, డప్పు దత్తసాయి, వేంకటేష్ యాదవ్, దివిటి రామరాజ్, కొట్టం ఉపేందర్ రెడ్డి, జి.పరశురామ్, ఇంద్రరాల రమేష్, ఆకుల రుషికేశ్, సునీల్ నాయక్, పెరుమాళ్ శివ కుమార్, శివనందు (%బాఐశీఅ%), తమ్మల సాయి, రాచకొండ శివకుమార్, శ్రీకాంత్ చారి, సబ్బని సత్యనారాయణ, జేమ్స్, సాధు గౌడ్, ఆడెపు భాను, దండు నవీన్, సుమన్ నాయక్, చల్లా నివాస్, బాలు ముదిరాజ్, డప్పు కిరణ్, చిన్నబోయిన అనిల్, చింతపండు సురేష్, శ్రీపాల్ పటేల్, బూడిద సదనంద్ గౌడ్, సబినయ్ యాదవ్, అభినయ్, నిఖిల్, సంతోష్, %=ూ% రాజు, జైదు అక్కు, రాజేష్, సురేష్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ కు స్వాగతం పలికిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**ఉప్పల్, అక్టోబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** జీటో (జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) కనెక్ట్ - 2025 కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి బేగంపేట విమాశ్రయం వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ లతో కలిసి స్వాగతం పలికిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ స్వాగతం పలికారు.

# పట్టు సాగు రగడ



**( నమస్తే హైదరాబాద్):** మండలంలో పట్టు పురుగుల పెంపకం అటు ఆదివాసీలకు, ఇటు అటవీ అధికారుల మధ్య వివాదానికి తెర లేపింది. అటవీ ప్రాంతంలో పట్టు పురుగులను పెంచవద్దని, పట్టు పురుగుల పెంపకం నిషేధం అంటూ అటవీ అధికారులు ఆంక్షలు విధించడంతో పట్టుసాగుదారులు ఆందోళన నిర్వహించారు. రెండు రోజుల క్రితం పట్టు సాగుదారులను కావర కొత్తపల్లి అటవీ ప్రాంతంలోకి అటవీ అధికారులు రాకుండా అడ్డుకోవడంతో ఇది క్రమ క్రమంగా ఆందో ళనలకు దారి తీసింది. దీంతో రెండు రోజుల క్రితం ఆందోళన నిర్వహించిన పట్టు పురుగుల పెంపకందారులు చెన్నూరుకు వెళ్లి ఎఫ్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అయినా అటవీ అధికారుల్లో మార్పు రాకపోగా శుక్రవారం మరోసారి పట్టు పురుగు పెంపకందారులు ఆందోళన చేపట్టారు. పట్టు పురుగు పెంపకందారులు శుక్రవారం అటవీ ప్రాంతానికి వెళ్లగా అటవీ అధికారులు మరోసారి అడ్డుకోవడంతో

6 లో

# నైనీ నుంచి తమిళనాడు జెన్‌కోకు బొగ్గు సరఫరా



**( నమస్తే హైదరాబాద్):** సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్‌కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి యేటా 2.88మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్‌కోతో సింగరేణి సంస్థ మరో 10రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్ఎండీ గోవిందరావు సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్‌ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని జెన్‌కో ఎండీ గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ స్పందిస్తూ ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాలని నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్‌కోతో మరో 10రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘకాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని సీఎండీ బలరామ్, తమిళనాడు జెన్‌కో ఎండీ గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంటుకు యేటా 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతుంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనున్నది. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) బి వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాంబు బెదిరింపులతో వణికిన తిరుపతి.. స్క్వాడ్ ముమ్మర తనిఖీలు

**( నమస్తే హైదరాబాద్):** తిరుపతి ఒక్కసారిగా వణికింది. 4 ప్రాంతాల్లో బాంబులు పేలుతాయంటూ ఈ-మెయిల్స్ రావడంతో అప్రమత్తమయ్యారు పోలీసులు. తిరుపతి బస్టాండ్, శ్రీనివాసం, విష్ణు నివాసం, కపిలితీర్థం, గోవిందరాజులస్వామి ఆలయం, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ నెల 6న సీఎం చంద్రబాబు పర్యటన దృష్ట్యా అగ్రికల్చర్ కాలేజ్ హెలిప్యాడ్ దగ్గర కూడా సోదాలు చేశారు. మొత్తం నాలుగు ప్రాంతాల్లో ఆర్డీఎక్స్‌తో

7లో

# జీసీసీ- టాటా ఒప్పందంతో అరకు కాఫీకి నూతన అవకాశాలు:



**జీఐ ట్యాగ్ పొందిన తర్వాత అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్‌గా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డుపై సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.**

**నమస్తే హైదరాబాద్ :** జీఐ ట్యాగ్ పొందిన తర్వాత అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్‌గా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డు రావడంపై సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంను కలిసి అవార్డు, ప్రశంసాపత్రం అందజేశారు మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన కుమారి. అరకు కాఫీ ద్వారా జాతీయ స్థాయిలో బిజినెస్ లైన్ ఛేంజ్ మేకర్ అవార్డు దక్కించుకుంది గిరిజన సహకార సంస్థ. అరకు వ్యాలీ కాఫీకి ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో అవార్డు దక్కడంపై గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన కుమారిని ప్రశంసించారు ముఖ్యమంత్రి చంద్రబాబు.బిజినెస్ లైన్ నుంచి స్వీకరించిన అవార్డును, ప్రశంసా పత్రాన్ని పరిశీలించారు సీఎం చంద్రబాబు. ఏజెన్సీ ప్రాంతంలో సేంద్రీయ విధానంలో సాగవుతున్న అరకు కాఫీ స్వచ్ఛత, సువాసనలతోపాటు ప్రత్యేక రుచిని కలిగి ఉందని సీఎం చెప్పుకొచ్చారు. ఈ విశిష్టత కారణంగా అరకు కాఫీకి నాణ్యమైన బ్రాండ్ అనే పేరు వచ్చిందని తెలిపారు. కాఫీ సాగు ద్వారా అరకులోని గిరిజనుల జీవన శైలిలో మార్పు వచ్చిందని వెల్లడించారు. ఇటీవల జీసీసీ – టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంతో దేశంలో తొలిసారిగా ఆర్గానిక్ సాల్యూబుల్ కాఫీ ఉత్పత్తి కానుందని వివరించారు సీఎం చంద్రబాబు. నర్సీపట్నం సమీపంలోని మాకవరపాలెం గ్రామంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటైందని తెలిపారు. తద్వారా విలువ ఆధారిత ఉత్పత్తిగా బీన్ టు కప్ మోడల్ అభివృద్ధి కానుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సంజీవని కన్సల్టెంట్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే భాష్యం



**నమస్తే హైదరాబాద్ :** అచ్చంపేట మండల కేంద్రంలో జరిగిన సంజీవని కన్సల్టెంట్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం , చిగురుపాడు సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు గంధం కోటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ప్రజా దర్బార్ లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు.నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల విజ్ఞప్తులను సావధానంగా ఆలకించిన జీవీ , వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభిస్తుందని, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం వల్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సూపం GST సూపర్ సేవింగ్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

## నరసరావుపేటలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్‌షాప్
## అభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీ పడాలి



**నమస్తే హైదరాబాద్ : నరసరావుపేట, (అక్టోబర్ 3, 2025)** అభివృద్ధిలో ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం నరసరావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో 'వర్క్‌షాప్ ఆన్ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రోగ్రామ్' విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు 'సూపర్ %+టూ% సూపర్ సేవింగ్స్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం %మీవీజు%ల అభివృద్ధికి దోహదపడేలా రూపొందించబడింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ %మీవీజు%ల అభివృద్ధిలో నిర్లక్ష్యం దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా మారుతోందని, అమెరికా, రష్యా వంటి అభివృద్ధి చెందిన దేశాల నుండి మనం కీలక పాఠాలు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో ఆహారం లేక ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాలు అనతి కాలంలోనే అభివృద్ధి చెందాయని అన్నారు.

కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, %మీవీజు% యజమానులు, అధికారులు పాల్గొన్నారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సులభతలు, %+టూ% సేవింగ్స్ గురించి వివరణాత్మక చర్చ జరిగింది. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రసంగిస్తూ "%మీవీజు%లు దేశ ఆర్థిక వ్యవస్థలో మూలస్తంభం. కానీ, క్షేత్రస్థాయిలో చిన్న వ్యాపారులకు రుణ సహాయం, అభివృద్ధి కార్యక్రమాల్లో నిర్లక్ష్యం ఉంది. ఇది %మీవీజు%లను 'నేల విడిచి సాగు' చేస్తున్నట్లుగా ఉంది . భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో రాజకీయ నాయకులతో పాటు అధికారులు కూడా చిత్త శుద్ధితో పని చేయాలి అని అన్నారు. అమెరికా, రష్యా వంటి దేశాలు %మీవీజు%లకు (%యావీజుం% అని అక్కడ పిలుస్తారు) అందిస్తున్న మద్దతును ఉదాహరణగా చెప్పారు. అమెరికాలో %యావీజుం% ఆర్థిక వ్యవస్థలో 99% భాగస్వాములు, మొత్తం ఉద్యోగాలలో 47% సృష్టిస్తాయి. వరల్డ్ బ్యాంక్ మద్దతుతో %యావీజుం%కు ఫైనాన్సింగ్, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి, ఇది వారి ప్రొడక్టివిటీని పెంచుతుంది. రష్యాలో 6 మిలియన్‌కు పైగా %యావీజుం% ఉన్నాయి, మరియు ప్రభుత్వం 'వన్-స్టాప్ షాప్' సర్వీస్‌లు, కాన్సెషనల్ లెండింగ్ ప్రోగ్రామ్‌లు ద్వారా మద్దతు ఇస్తోంది. 2025లో రష్యన్ ప్రభుత్వం %యావీజుం%కు ఎక్స్‌చేంజ్ లిస్టింగ్ ఖర్చులకు 15 మిలియన్ రూబుల్స్ వరకు సబ్సిడీలు ఆమోదించింది. "ఈ దేశాలు చిన్న వ్యాపారులకు సులభమైన రుణాలు, ఆవిష్కరణలు ప్రోత్సహిస్తూ ఆర్థిక వృద్ధిని సాధిస్తున్నాయి. మనం కూడా ఇలాంటి మోడల్స్‌ను అనుసరించి, %మీవీజు%లను బలోపేతం చేయాలి" అని ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమం %మీవీజు%లకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసి, %+టూ% సేవింగ్స్ గురించి అవగాహన కల్పించింది. స్థానికులు ఈ బ్రోచర్‌ను స్వాగతించుతూ, ప్రభుత్వ మద్దతు మరింత పెరగాలని కోరారు.

# జీఎస్టీ 2.0 తగ్గింపు పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం






**నమస్తే హైదరాబాద్ :** జీఎస్టీ 2.0 తగ్గింపు పై భాగంగా అచ్చంపేటలో జరిగిన భారీ ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా
ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు,నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాల పై జీఎస్టీ తగ్గడంతో అన్నదాతలు,ప్రజలకు ఊరట లభిస్తుందన్న ఎమ్మెల్యే.
జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగడంతో పాటు వారి జీవన శైలి మెరుగు పడుతుందన్నారు ఎమ్మెల్యే జీఎస్టీ తగ్గింపుతో పాటు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ కొనుగోళ్లలో వచ్చిన ఆదాతో ట్రూ డౌన్ అనేది మొదటి సారి జరుగుతుందని చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పరిపాలనా అనుభవంతో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించగలుగుతున్నామన్న ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం, టిడిపి నాయకులు చిగురుపాటి సర్పంచ్ గంధం కోటేశ్వరరావు, ఇంకా ఈవిధ హోదాల్లో ఉన్న మండల గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# నేడు జరుగు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ను జయప్రదం చేయండి...

## సిపిఐ మంగళగిరి నియోజకవర్గ పార్టీ పిలుపు....



**నమస్తే హైదరాబాద్ :** ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ శనివారం సాయంత్రం 4 గంటలకు వి టి జె ఎం అండ్ ఐ వి టి ర్ డిగ్రీ కళాశాల ఫంక్షన్ హాల్ నందు జరుగుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తెలిపారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ లు మాట్లాడుతూ అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ కార్యదర్శిగా పోరాటాలు కొనసాగించారని, చదువులో ఉన్నతంగా రాణిస్తూ విద్యార్థి ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించాడని వారు అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షుడిగా ఏఐవైఎఫ్ జాతి అధ్యక్షుడిగా ఉంది విద్యార్థి యువజనుల సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమించిన గొప్ప యువనేతగా పేరు గడిచారని వారు అన్నారు. నేడు మంగళగిరి డిగ్రీ కాలేజీలో జరిగే సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్
కే నారాయణ, రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దొంతి రెడ్డి వేమారెడ్డి, సిపిఐ శ్రేణులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, అభ్యుదయవాదులు ప్రజాసంఘాల వాదులు తదితరులు పాల్గొంటున్నారని వారు తెలిపారు. సంస్మరణ సభకు సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం డాక్టర్ శోడిశెట్టి తేజ శివకుమార్



**నమస్తే హైదరాబాద్ :** గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయిలో తక్కువ ఖర్చులతో అత్యాధునిక వైద్యం అందించాలని డాక్టర్ సోడిశెట్టి తేజ శివకుమార్ (ఎండి పీజీయన్ ఈక్వల్ టు ఎంబిబిఎస్) అచ్చంపేట గ్రామంలో సంజీవని కన్సల్టింగ్ క్లీనింగ్ అందుబాటులోకి తీసుకొచ్చారు బీపీ, షుగర్, థైరాయిడ్, టైఫాయిడ్, మలేరియా, డెంగు , విష జ్వరాలు, తలనొప్పి ఫిట్స్ పక్షవాతము నరాల వ్యాధులు, కీళ్ల నొప్పులు, కీళ్ల కండరాల వ్యాధులు, కామెర్లు గ్యాస్ ట్రబుల్ వ్యాధులు, లివర్ వ్యాధులు, ఆయాసం, ఉబ్బసం, ఊపిరితిత్తులు వ్యాధులు అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందుబాటులో ఉన్నాయి అన్నారు డాక్టర్ డాక్టర్ సోడిశెట్టి తేజ శివకుమార్ ఈ అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు నియోజకవర్గంలో ఏ మండలంలో లేని విధంగా అచ్చంపేట మండలానికి ఈ అవకాశం వచ్చిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు



# నకరికల్లులో గంజాయి ముఠా అరెస్ట్



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చల్లగుల్లలో గంజాయి రవాణా జరుగుతుందన్న విశ్వసనీయ సమాచారం ఆధారంగా పల్నాడు జిల్లా ఎస్పి బి కృష్ణారావు ఉత్తర్వుల మేరకు ఎస్ డి పి ఓ సత్తెనపల్లి యం.హనుమంతరావు పర్యవేక్షణలో సత్తెనపల్లి రూరల్ సీఐ పీ కిరణ్ నగరికల్ ఏ ఎస్ ఐ కే. సతీష్ బాబు తమ సిబ్బందితో కలిసి శుక్రవారం ప్రత్యేక దాడి నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ నకరికల్లు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు సమీపంలో కగ్గ శ్రీనివాసరావు బడ్డీ కొట్టు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న తొమ్మిది వ్యక్తులను గుర్తించి చుట్టూ ముట్టి పట్టుకున్నారు. వాళ్ళ దగ్గర పది కేజీల గంజాయి, ఒక టీవీఎస్ జూపిటర్(%ూా40ఖీచీ% 4943) స్కూటీ, మూడు సెల్ ఫోన్లు, మరియు ఐదువేల రూపాయల నగలు స్వాధీనం చేసుకున్నామన్నారు అనంతరం గంజాయి నమూనాలను ఫోరెన్సి క్ పరీక్షలకు పంపించడం జరుగుతుంది అన్నారు.

నేరస్థుల వివరాలు

1. నర్రా హనుమంతరావు తండ్రి వెంకటేశ్వర్లు వయసు 30 సంవత్సరాలు కులం కమ్మ గణపవరం గ్రామం రాజుపాలెం మండలం

2. పెంటకోట శంకర్రావు తండ్రి పైడితల్లి వయస్సు 66 సంవత్సరాలు.కులం. గవర సాలిపేట, విశాఖపట్నం.

3. కగ్గ శ్రీనివాసరావు తండ్రి బాల వెంకయ్య వయసు 60 సంవత్సరాలు కులం ఉప్పుసర నగరకల్లు మండలం

4. కాపర్తి మల్లికార్జునరావు తండ్రి వెంకటేశ్వర్లు వయసు 45 సంవత్సరాలు కులం రజక పులిచింతల రాజుపాలెం మండలం.

5. అగ్గయ్య వినోద్ యాదవ్ తండ్రి నకుల్ యాదవ్ వయసు 25 సంవత్సరాలు కులం యాదవ్ బీహార్ రాష్ట్రం ప్రస్తుతం నగరకల్లు మండలం చల్లగుండ్ల గ్రామంలో పాల డైరీ ఫారం లో పనిచేస్తున్నాడు.

6.బాణావత్ బాల నాయక్ అలియాస్ వెంకటేశ్వర్లు తండ్రి భాస్కరరావు నాయక్ వయసు 40 సంవత్సరాలు కులం ఉగాది చేజర్ల తండా నకరికల్లు మండలం.

7. సాదుపాటి శ్రీనివాసరావు తండ్రి భాస్కరరావు వయసు 50 సంవత్సరాలు కులం ఎరుకుల చౌడప్పయపాలెం రాజుపాలెం మండలం.

8. బండారు హనుమంతరావు తండ్రి రామదాసు వయసు 60 సంవత్సరములు కులం వడ్డెర కొండమోడు రాజుపాలెం మండలం.

9. ఆవుల పెద్ద సాంబయ్య తండ్రి వెంకటేశ్వర్లు వయసు 36 సంవత్సరాలు కులం యాదవ్ చౌడప్పపాలెం రాజుపాలెం మండలం. ప్రతినిధులు ఒక కేజీ పైగా గంజాయి కొనుగోలు చేసి చిన్నచిన్న ప్యాకెట్లుగా మార్చి అక్ర మార్జన చేస్తున్నట్లు చెప్పారు. మిగత ఎనిమిది మంది ముద్దాయిలు పరారీలో ఉన్నారు వారిలో ఇద్దరు ఒడిశా రాష్ట్రానికి చెందినవారు అని తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి రావాలా విక్రయములో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విధమైన అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము ప్రతి సమాచారాన్ని గోప్యంగా స్వీకరించి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

చాకచక్యంగా గంజాయి నిందితులను పట్టుకున్నందుకు సీఐ కిరణ్ ఎస్ఐ సతీష్ సిబ్బందిని ఆయన అభినందించారు.ఎస్పీ తో మాట్లాడి వారికి రివార్డు ప్రకటిస్తామని తెలియజేశారు.

ఈ ఆపరేషన్లో నిలకడ మండలం డిప్యూటీ తాసిల్దార్ టీ కొండారెడ్డి,

ఆర్ ఐ టి.సిద్దయ్య, చల్లగుండ్ల విఆర్ఓ గాలం లింగయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు



**నమస్తే హైదరాబాద్)** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శమీ పూజలో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రావణ దహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విజయదశమి సంప్రదాయాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా, ఐశ్వర్యంతో ఉండాలని, పెద్దపల్లి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఏసీపీ కృష్ణ, పోలీసులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఐటీఐ మైదానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శమీ పూజలు చేశారు. దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలయ్ బలయ్ తీసుకున్నారు. నాయకులతోపాటు వాకర్స్ వెంకట్ రెడ్డి, డాక్టర్ రాజమల్లు, కొమ్ము సుధాకర్, అతీక్ పాల్గొన్నారు.కమిషనరేట్‌లో ఆయుధ పూజ

కోల్‌సిటీ, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): విజయదశమి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో గురువారం ఆయుధపూజ, వాహన పూజ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో పూజలు నిర్వహించడం ద్వారా ప్రతి ఆయుధానికి శక్తి కలుగుతుందన్నారు. పోలీస్‌శాఖలోప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ ప్రజల మన్ననలు అందుకోవాలన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ స్థాయి మరింత పెరిగేలా పని చేయాలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి జరుపుకుంటామన్నారు. సమాజంలోని చెడును పారదోలేందుకు పోలీస్‌శాఖ కృషి చేస్తోందన్నారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ(అడ్మిన్) శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రావు, ఎస్‌బీఐ భీమేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలపై పెనుబారం తగ్గింది ఏటుకూరి రత్నకుమార్






**నమస్తే హైదరాబాద్ :** కూటమి ప్రభుత్వం కేంద్రంలో జీఎస్టీ సవరణలో భాగంగా స్లాబ్ రేట్లపై తీసుకొచ్చిన తగ్గింపు కారణంగా వ్యవసాయ యంత్ర పరికరాలు, మైక్రో ఇరిగేషన్ పరికరాలు, బయో ఫెర్టిలైజర్, బయోపురుగు మందులు, నిత్యవసర వస్తువులు ఎలక్ట్రిక్ పరికరాలు పై ప్రజలకు పెను భారం తగ్గిందని 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్ శుక్రవారం అన్నారు ఈ సందర్భంగా జివిస్టి తగ్గిన కారణంగా వీటిపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన సమావేశం మరియు ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమం లో పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీ గల్ల బాబురావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు,మండల వ్యవసాయ అధికారి కృషయ్య, జీఎస్టీ అధికారి స్మిత్నర్, బెల్లంకొండ రాంగోపాల్రావు పాటిబండ్ల యోహాను హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్, మండల సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ జలాల పురవ నాయకులు సరిపుడి గోపి జిల్లా టిడిపి కార్యవర్గ సభ్యురాలు షేక్ ముంతాజ్ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ దిలీప్ పెదకూరపాడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ షేక్ మస్తాన్ షరీఫ్ హుస్సేన్ నగరం గ్రామ మాజీ సర్పంచ్ నెల్లూరు మల్లికార్జునరావు మండల ఎస్సీ నాయకులు జంగాల ప్రసాద్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి గంగినేని చిన్న మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు మల్లెల నరసయ్య కాశిపాడు గ్రామం మాజీ సర్పంచ్ మల్లెల మోహన్రావు సిద్ధంశెట్టి సాంబశివరావు సొసైటీ డైరెక్టర్ సుందర్ రామిరెడ్డి కొల్లి వెంకటరెడ్డి అన్నం శ్రీనివాస్ రెడ్డి వెంకటకృష్ణ కొరటాల మస్తాన్రావు మరియు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

# ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



**నమస్తే హైదరాబాద్)** జోగుళాంబ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. ఉత్సవాల చివరి రోజు ఉదయం శమీ పూజ చేసి ఉత్సవ మూర్తులను రథోత్సవంలో ఉంచి పుర వీధు ల వెంట ఊరేగింపు చేశారు. అనంతరం మహా పూర్ణాహుతి, అవభృత స్నపనం చేసి తుంగభద్ర పుష్కర ఘాట్ నందు జోగుళాం బ బాల బ్రహ్మేశ్వర స్వామికి చక్రస్నానం జరిపించారు. స్వామి అమ్మవారి ఉత్సవ వి గ్రహాలకు ఆలయ కమిటీ సభ్యులు, ఈవో దీప్తి రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మం త్రోచ్ఛారణల మధ్య పూజలు చేసి నదిలో చ క్రస్నానం నిర్వహించారు.

నదీహారతి, తెప్పోత్సవం..నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు సా యంత్రం నదీ పుష్కర ఘాట్లో అశేష జనవాహిని మధ్య కన్నుల పండువగా నదీహారతి, తెప్పోత్సవం ఆలయ అధికారులు నిర్వ హించారు. నదీమతల్లికి హారతు లు ఇచ్చి హంసవాహనం లో ఉత్సవ మూర్తులతో నదిలో విహారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే విజయుడు, గద్వాల సంస్థాన వార సుడు కృష్ణ రాంభూపాల్ అమ్మవారి ఆల య ప్రాంగణంలో ధ్వజావరోహణం నిర్వ హించి ఉత్సవాలకు స్వస్తి పలికారు.

తెప్పోత్సవంలో విహరించిన జములమ్మగద్వాల, అక్టోబరు 3 : జములమ్మ ఆలయంలో దసరా వేడు కలు ఘనంగా ముగిశాయి. చివరి రోజు గురువారం నిజరూప దర్శనంలో అ మ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారికి పల్లకిసేవ నిర్వ హించి అనంతరం శమీ పూజ నిర్వహించారు. మొదటిసారి జములమ్మ రిజ ర్వాయర్‌లో అమ్మవారు విహరించేందుకు ప్రత్యేకంగా పవర్‌బోట్‌ను సిద్ధం చేసి, దానిని పూలతో, విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరించిన బోట్‌లోకి చేర్చారు. రిజర్వాయర్‌లో అమ్మవారు తెప్పోత్సవంలో విహరిస్తుండగా భక్తులు పెద్ద ఎత్తున తరించారు. ఆలయ చైర్మన్ వెంకట్రాములు, ఈఓ పురేందర్‌కుమార్, డైరెక్టర్లు మంగలి వీరేష్, కొండపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి శ్రీ రమ్య హాస్పిటల్ నిర్లక్ష్యం వల్ల గర్భిణీ స్త్రీ మృతి.

**డెలివరీ డేటు సెప్టెంబర్ 21 ఉంటే సెప్టెంబర్ 6 నాడు అనగా15 రోజులు ముందే డెలివరీ చేసిన శ్రీ రమ్య హాస్పిటల్**

**శ్రీ రమ్య హాస్పిటల్ ముందు ధర్నాకు దిగిన కుటుంబ సభ్యులు.**

**25 లక్షల నుండి 30 లక్షలు వరకు ఖర్చు చేసిన భర్త అంజయ్య.**







**నమస్తే హైదరాబాద్)** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ రమ్య హాస్పిటల్ నిర్లక్ష్యం వల్ల ప్రాణం డిండి మండలం కు చెందిన అంజమ్మ వైఫ్ ఆఫ్ ఆంజనేయులు భార్య మృతి. ఆమె భర్త ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ తన భార్య అంజమ్మ 23 సంవత్సరాలు 9 నెలలుగా కల్వకుర్తి పట్టణంలోని రమ్య హాస్పిటల్ లోవైద్యం చేయించుకుంటుందని రమ్య సౌజన్య డాక్టర్ తన భార్యకు రక్తం తక్కువ ఉందని చెప్పడంతో నాగర్ కర్నూల్ వెళ్లి రక్తం తెచ్చి ఇవ్వడం జరిగిందని డెలివరీ డేట్ సెప్టెంబర్ 21న ఉంటే డబ్బు సంపాదననే దేయంగా సెప్టెంబర్ 6న ఆపరేషన్ చేయడం జరిగిందని అలా ఆపరేషన్ చేయడం వల్లే తన భార్య అంజమ్మ రక్తస్రావం ఎక్కువ అయిందని తన భార్య ఆరోగ్యం విషమంగా మారిందని డాక్టర్ రమ్య నిర్లక్ష్యం వల్ల తన భార్య చనిపోవడం జరిగిందని డాక్టర్ రమ్య చెప్పడంతో హైదరాబాద్ లోని అగస్త్య హాస్పిటల్ వెళ్లడం జరిగిందని అక్కడ 28 లక్షల వరకు హాస్పిటల్లో ఖర్చు చేయడం జరిగిందని తన భార్యకు వైద్యం జరుగుతుంటే పహడి షరీఫ్ సీ.ఐ తన వద్దకు వచ్చి.50వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని అంజమ్మ భర్త ఆంజనేయులు మీడియా మిత్రులకు తెలియజేయడం జరిగింది. తన భార్య ప్రాణం ఖరీదు డాక్టర్ రమ్య 7.50000 లక్షలు వెలకట్టిందని తనకు డబ్బులు వద్దని న్యాయం కావాలని శ్రీ రమ్య హాస్పిటల్ సీజ్ చేయాలని తనకు న్యాయం జరగకపోతే శ్రీ రమ్య హాస్పిటల్ ఎదురుగా ఆత్మహత్య చేసుకుని చనిపోతానని మీడియా మిత్రులకు తెలియజేశాడు. ఈ విషయం తెలిసిన వెంటనే కొందరు రాజకీయ నాయకులు పెద్ద మనుషులు హాస్పిటల్ వద్దకు చేరుకొని. సమనయపరిచారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు హాస్పిటల్ నుంచి తిరిగి వెళ్లారు.కల్వకుర్తి పట్టణంలోని శ్రీ రమ్య హాస్పిటల్ ఎదురుగా ఐదు ఆరు గంటల నుండి వైద్యం వికటించి మరణించిన మృతదేహాన్ని కుటుంబ సభ్యులు హాస్పిటల్ ముందల పెట్టి ఆందోళన చేపట్టడం జరిగింది.పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నంలో కల్వకుర్తి పోలీసులు సీ.ఐ.నాగార్జున ఎస్.ఐ.మాధవరెడ్డి. కృష్ణదేవ తదితరులు ఉన్నారు.

---

పాటు ఈ ప్రాంతంలోకి రావద్దని, ఇక్కడ పట్టు పురుగుల పెంపకం నిషేధం అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో ఆదివాసీ సంఘం నాయకుడు జేక శేఖర్ ఆధ్వర్యంలో పట్టు పురుగు పెంపకం దారులు అటవీ ప్రాంతంలో ధర్నా చేపట్టారు. మండలంలోని రాజారం, కావరకొత్తపల్లి, అర్జునగుట్ట, ఏదులబంధం గ్రామాలకు చెందిన 750 కుటుం బాలు పట్టు పురుగుల పెంపకంపైనే జీవనాధారం సాగిస్తున్నాయని, ఆరు దశాబ్దాలు గా అటవీ ప్రాంతంలోని నల్లమద్ది చెట్లపై పట్టు పురుగుల పెంపకం చేపడుతు న్నా మని, ఇక్కడి పట్టు పరిశ్రమకు రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు ఉందని, ప్రస్తుతం అటవీ అధికారులు అడ్డుకోవడంతో తమపరిస్థితి ఏమిటని బాధిత కుటుంబాల ప్రజలు వాపో యారు. తాము అటవీ ప్రాంతాన్ని ఆక్రమించుకోవడం లేదని, గుంట భూమి కూడా అటవీ ప్రాంతం భూమి పొందలేదని, అటవీ ప్రాంతంలో ఉన్న నల్లమద్ది చెట్లపైనే పట్టు పురుగుల పెంపకం చేపడుతున్నామన్నారు. తాము అడవికి ఎలాంటి హానీ చేకూర్చడం లేదని బాధితులు వాపోయారు. సుమారు 2 గంటల పాటు ధర్నా నిర్వ హించగా ఎఫ్ఆర్‌వో సదానందం ఈ ప్రాంతానికి చేరుకుని బాధితులతో చర్చలు జరి పారు. అయినా సఫలం కాకపోగా ఆదివాసీ సంఘం నాయకులను చెన్నూరు అటవీ శాఖ కార్యాలయానికి రావాలని సమస్యలుంటే పరిష్కరించుకుందామని అటవీ అధి కారులు చెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది.

# వైభవంగా దసరా వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో గురువారం దసరా సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ మండలంలో గురువారం దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దవాగు సమీపంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో అర్చకులు మధుకర్ శర్మ, మహేష్ శర్మ, శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వమించారు. రావాణసూరుడి దిష్టి బొమ్మ దహన కార్యక్రమంను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన లక్కీ ద్వారా యువ రచయిత రాధాకృష్ణ రావాణ దాహన కార్యక్రమానికి ఎంపికయ్యారు. రాత్రి 7.30 గంటలకు రావణాసూరుడి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ట్రాఫిక్‌కు సిబ్బందులు లేకుండా సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. దసరా పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, బీజేపీ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, బుల్లితెర దర్శకుడు నిర్మాత నాగబాల సురేష్ కుమార్, బీజేపీ నాయకులు విశాల్, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, వివేక్, వెంకన్న, శ్రీనివాస్, రమేష్, మధు, లక్ష్మణ్‌మూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకన్న, మల్లేష్ తదితరుల పాల్గొన్నారు. ఘనంగా దసరా వేడుకలు కాగజ్‌నగర్ పట్టణంలో గురువారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి తమ వాహనాలకు పూజలు చేశారు. స్థానిక త్రిశూల్ పహాడ్‌పై వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే హరీష్ బాబు షమీపూజ చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాత్రి రావాణసురుడి ప్రతిమకు దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో పాటు ఆయాపార్టీల నాయకులు పట్టణ వాసులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తమ అభిమానులు, కార్యకర్తలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వాంకిడి మండలంలో ప్రజలు ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ తమ వాహనాలను శుభ్రంగా కడిగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మండల కేంద్రానికి సమీపంలో గల జమ్మి చెట్టుకు ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒకరికొకరు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బెజ్జూరు మండలంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దహెగాం మండలంలో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దహెగాం పోలీసు స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహంచారు. కెరమెరి మండల వ్యాప్తంగా దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రావణాసురుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. రెబ్బెన మండలంలోని చారిత్రాత్మక ప్రదేశమైన గంగాపూర్ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయం, రెబ్బెన ఎల్లమ్మ గుడి, గోలేటి భీమన్న స్టేడియంలలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మి ఆకును తెంపుకొని ఒరికొకరు ఇంచిప్పుచుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్క ర్‌రెడ్డి, రెబ్బెన సీఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సిర్పూర్(టి) మండలం గురువారం దసరా సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే బాలాజీ వేంకటేశ్వరస్వామి వద్ద రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాజా భజంత్రీల మధ్య పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై సురేష్‌ల ఆధ్వర్యంలో బందో బస్తు నిర్వహించారు. పెంచికలపేట మండలంలోని ఆలయాల్లో దసరా సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతలమానేపల్లి మండలంలో గ్రామస్థులు భాజాభజంత్రీల మధ్య శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. పోలీసు స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తులు, సీట్ల సర్దుబాటుపై.. ఎమ్మెల్యే కీలక ప్రకటన..

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, అధికార కాంగ్రెస్ పార్టీతో పొత్తులు, సీట్ల సర్దుబాటుపై భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) కీలక ప్రకటన చేసింది. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే అయిన కూనంనేని సాంబశివరావు.. తమ పార్టీ కాంగ్రెస్, సీపీఎం, ఇతర వామపక్ష పార్టీలతో కలిసి ఎన్నికలకు వెళ్లడానికి సమన్వయం చేసుకుంటామని స్పష్టం చేశారు.

స్థానిక ఎన్నికలపై సీపీఐ వ్యూహం..

హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాంబశివరావు మాట్లాడారు. జరగబోయే స్థానిక ఎన్నికలలో సీట్ల సర్దుబాటు, బీసీ రిజర్వేషన్ల అంశాలపై తుది నిర్ణయం తీసుకునేందుకు అక్టోబరు 5వ తేదీన సీపీఐ రాష్ట్ర సమితి సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా అక్టోబరు 8న బీసీ రిజర్వేషన్లపై కోర్టు తీర్పు వెలువడనున్న నేపథ్యంలో.. ఆ తీర్పు ఆధారంగానే ఎన్నికల బరిలో దిగే అంశాన్ని నిర్ణయిస్తామన్నారు.

రిజర్వేషన్ల అంశంపై విమర్శలు..

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి జరుగుతున్న ప్రయత్నాలను సాంబశివరావు ఖండించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈడబ్ల్యూఎస్ (%జుఔ%) కోటా కింద 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా, రాజ్యాంగం నిర్దేశించిన 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఇప్పటికే దాటిందని ఆయన తెలిపారు. సీపీఐ రాష్ట్రంలో తాము పోటీ చేయడానికి బలంగా ఉన్న జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ స్థానాలను గుర్తించినట్లు ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తమ మిత్రపక్షం కాబట్టి, ఎన్నికల వ్యూహంలో భాగంగా ఉమ్మడిగా ముందుకు వెళ్తామని ఆయన సంకేతాలు ఇచ్చారు.

దేశీయ సమస్యలు, కేంద్రంపై విమర్శలు

ఈ సందర్భంగా సాంబశివరావు కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సామాజిక కార్యకర్త సోనమ్‌ను అరెస్టు చేయడాన్ని ఖండించిన ఆయన.. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తోందని ఆరోపించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు భారతదేశాన్ని ప్రభావితం చేసినప్పటికీ.. ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్–అమెరికా సంబంధాలపై ప్రధాని వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ నేతలు సయ్యద్ అజీజ్ పాషా తదితరులు మాట్లాడుతూ.. దేశంలో వృద్ధి, తయారీ రంగం మందగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వృద్ధి 0.3 శాతం క్షీణించిందని.. తయారీ రంగం 6 శాతం నుంచి 3.6 శాతానికి పడిపోయిందని వారు పేర్కొన్నారు. దేశీయ ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సాంబశివరావు మాట్లాడుతూ.. భారతదేశం ఆయుధాల సరఫరాలో ప్రపంచంలో రెండవ స్థానంలో ఉందని.. ఇది ఆందోళన కలిగించే విషయం అని తెలిపారు.




## అలయ్ బలయ్ సంప్రదాయం కాదు.. తెలంగాణ ఆత్మ: బండారు దత్తాత్రేయ



**నమస్తే హైదరాబాద్ :** నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ఇవాళ (శుక్రవారం) ఉదయం ప్రారంభమైంది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అయితే ఈసారి మాత్రం ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో ఈ కార్యక్రమం జరుగుతోంది.

తెలంగాణ ఆత్మ..

అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. స్వదేశీ భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలంటూ రైతులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు.

పరిపాలన సౌలభ్యం కోసమే..

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసమే రాష్ట్రాల విభజన జరిగినట్లు పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపు నిచ్చారు. యువత సనాతన ధర్మం వైపు చూస్తుందన్నారు. మనకు దసరాతోపాటు జీఎస్టీ పండగ వచ్చిందని తెలిపారు. పెరిగిన ధరలు తగ్గించి ప్రధాని మోదీ రికార్డు సృష్టించారని చెప్పారు. దసరా రోజు అందరి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అయితే బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారు.. కానీ పండగ పూట ఒకే వేదికపైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

## మహాత్ముడి జీవితం అందరికి ఆదర్శం




**నమస్తే హైదరాబాద్ :** జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింస మార్గాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆయన జీవితం అందరికి ఆదర్శమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా పేర్కొన్నారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా కమిషనరేట్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుం దన్నారు. దేశ పౌరులు గాంధేయమార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ(అడ్మిన్) శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ భీమేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## సర్కార్ కీలక నిర్ణయం.. 17 ఏళ్లలోపు వారందరికీ ఉచితంగా


దేశంలో ఉన్న వారందరికీ ఆధార్ కార్డు తప్పనిసరి. చిన్నారులకు కూడా బాలాధార్ ఇస్తారు. అయితే ఒక్కసారి ఆధార్ కార్డు తీసుకుంటే సరి.. జీవితాంతం అదే ఉంటుంది అనుకుంటే పొరపాటు. వయసు పెరగుతున్న కొద్ది.. అలానే అడ్రెస్, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్లు వంటి వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలి. ఇక మన దేశంలో పుట్టని దగ్గర నుంచి ప్రతి చిన్న పనికి కూడా కచ్చితంగా ఆధార్ కార్డు చూపించాల్సిందే. అయితే ఆధార్ అప్డేట్ చేయాలంటే కాస్త డబ్బులు ఖర్చు చేయాలి. గతంలో కేవలం పిల్లలకు మాత్రము ఆధార్ అప్డేట్ ఉచితంగా ఉండేది. అయితే ఇప్పుడు సర్కార్ దీనిపై కీలక ప్రకటన చేసింది. ఆ వివరాలు..కొన్ని రోజుల క్రితమే ఆధార్ కార్డు జారీ సంస్థ దానికి సంబంధించిన వివిధ సేవలపై అదనపు ఛార్జీలను వసూలు చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలో అధికారులు కీలక ప్రకటన చేశారు. 5 నుంచి 17 ఏళ్లలోపు వారికి ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలు పూర్తిగా ఉచితమని సంబంధిత అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి బుధవారం వారు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే గతంలో 5–7 సంవత్సరాల వారికి ఆధార్ కార్డుకు సంబంధించిన వివిధ సేవలు ఉచితంగా అందించేవారు. ఏడేళ్లు దాటిన వారికి బయోమెట్రిక్ కోసం రూ.100 తీసుకునే వారు. కానీ తాజా ప్రకటనతో 17 సంవత్సరాల లోపు వారికి ఆధార్ సేవలను ఉచితంగా అందివ్వనున్నారు.ఇదిలా ఉంటే కొన్ని రోజుల క్రితమే ఆధార్ కార్డు జారీ సంస్థ యూఏఐడీఏఐ.. ఆధార్ సేవలకు సంబంధించి ఛార్జీలను పెంచుతూ ఓ ప్రకటన చేసింది. అయితే, కొత్త ఆధార్ కార్డుల జారీ సర్వీసును మాత్రం ఉచితంగానే అందిస్తామని తెలిపింది. కానీ ఇప్పటికే ఆధార్ కార్డు ఉన్న వారు బయోమెట్రిక్, అడ్రెస్, పుట్టిన తేదీ వంటి మార్పులు చేసుకోవాలంటే ఛార్జీలు చెల్లించాల్సిందే అని తెలిపింది. వీటిని కూడా విడతల వారీగా పెంచుతామని ప్రకటించింది. దీనిలో భాగంగా మొదటి విడతలో పెంచిన ఛార్జీలు అక్టోబర్ 1, 2025 నుంచే అమలులోకి వచ్చాయి.ఆఫ్‌లైన్‌లో ఆధార్ కార్డు అప్డేట్ చేసుకుంటూ ఛార్జీలు చెల్లించాల్సి ఉండగా.. ఆన్‌లైన్ మాత్రం ఉచితంగా ఆధార్ డాక్యుమెంట్‌ని అప్డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 2026, జూన్ 14వ తేదీ వరకు మై ఆధార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్లో ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ ఉచితంగా చేసుకోవచ్చని యూఐడీఏఐ తెలిపింది. ఆ తర్వాత ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. అయితే ఇప్పటికి కూడా పలు ఆధార్ నమోదు కేంద్రాల్లో రూ.50, రూ.100 పాత ఛార్జీలనే వసూలు చేస్తున్నారు. అలానే చిన్న పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కోసం పాఠశాలల్లోనే ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తున్నారు.




పేలుళ్లు చేయబోతున్నట్టు బెదిరింపులు రావడంతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు పోలీసులు. తమిళనాడు తిరువళ్లూర్ కేంద్రంగా ఐఎస్ఐ, మాజీ మిలిటెంట్లు కలిసి కుట్ర పన్నినట్టుగా మెయిల్ బెదిరింపులు వచ్చాయన్న పోలీసులు%ఔ% దర్యాప్తు చేస్తున్నారు. తమిళనాడులోనూ మరోసారి బాంబు బెదిరింపుల వ్యవహారం తీవ్ర కలకలం సృష్టించింది. ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి %వీఖ% స్టాలిన్ నివాసం, గవర్నర్ ఆర్ఎన్ రవి భవనం, సినీనటి త్రిష నివాసాలతో పాటు బీజేపీ ప్రధాన కార్యాలయానికి బాంబు బెదిరింపులొచ్చాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు సోదాలు నిర్వహించారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. అవి ఫేక్‌కాల్స్‌గా తేల్చినప్పటికీ.. కాల్స్ ఎక్కడ్నుంచి వచ్చాయ్%ఔ%? ఎవరు చేశారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అలాగే ప్రముఖుల ఇళ్ల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశారు.

## వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు.. జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్..

**నమస్తే హైదరాబాద్ :** చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలంలోని దేవళంపేటలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో తీవ్ర దుమారం రేగింది. ఎస్సీ సంఘాలతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన దిగారు. ఇక ఇష్యూని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసింది. అంతేకాదు పాత విగ్రహం ప్లేస్‌లో 13 అడుగుల కొత్త విగ్రహాన్ని పెట్టింది. నిందితులను వెంటనే పట్టుకోవాలని పోలీసులకూ ప్రభుత్వం నుంచి ఆదేశాలందాయి. ఇక ఘనపై ఇటు టీడీపీ, వైసీపీ పోటాపోటీ నిరసనలు చేపట్టాయి. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటన వెనుక వైసీపీ హస్తం ఉందన్నారు ఎమ్మెల్యేలు థామస్, మురళి. నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు దేవళంపేట అంబేద్కర్ విగ్రహం కాల్చివేత ఘటనపై తిరుపతి ఎంపీ గురుమూర్తి జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎంపీ గురుమూర్తి ఫిర్యాదుతో స్పందించిన కమిషన్ చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు నోటీసులు జారీ చేసింది. అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ కూడా ఆందోళన వ్యక్తం చేసింది. 30 రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశించింది.




# సినిమా



## ఎన్టీఆర్ బ్లాక్ బస్టర్ 'సింహాద్రి'ని రిజెక్ట్ చేసిన స్టార్ హీరో ఎవరో తెలుసా?

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటించిన బ్లాక్ బస్టర్ హిట్స్ లో సింహాద్రి ఒకటి. దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ సినిమా అప్పట్లో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. . అంతకుముందు వీరిద్దరి కాంబోలో స్టూడెంట్ నెంబర్ వన్ సినిమా రాగా సింహాద్రి రెండోది. 2003లో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టింది. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన భూమిక, అంకిత హీరోయిన్స్ గా నటించారు. అలాగే నాజర్, బ్రహ్మానందం, భానుచందర్, వేణు మాధవ్, శరత్ సక్సేనా తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. కానీ ఈ సినిమా మొత్తం ఎన్టీఆర్ చుట్టూ తిరుగుతుంది. ఈ సినిమా చేసేనాటికి అతని వయసు కేవలం 20 ఏళ్లు మాత్రమే. అయినా అంత చిన్న వయసులోనే తారక్ నట విశ్వరూపం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. బాక్సాఫీస్ రికార్డులు కూడా బద్దలయ్యాయి. ఇలా ఎన్టీఆర్ కెరీర్ లోనే వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచన సింహాద్రి సినిమా గురించి చాలా మందికి తెలియని విషయం ఒకటుంది. అదేంటంటే.. ఈ సినిమాకు మొదటి ఛాయిస్ ఎన్టీఆర్ కాదట. ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ లో ఫేమస్ అయిన ఓ టాలీవుడ్ హీరోకు ఈ కథ చెప్పారట రాజమౌళి. అయితే ఆ హీరో పెద్దగా ఇంట్రెస్ట్ చూపించకపోవడంతో ఎన్టీఆర్ తో తీసి బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టారు జక్కన్న. ఇంతకీ సింహాద్రి సినిమాను మిస్ అయిన ఆ స్టార్ హీరో ఎవరనుకుంటున్నారా? ప్రభాస్.అవును.. రాజమౌళి మొదట ప్రభాస్ తోనే సింహాద్రి సినిమా తీయాలనుకున్నారట. కథ కూడా చెప్పారట. అయితే అప్పటికే ప్రభాస్ పలు సినిమాలకు డేట్స్ ఇవ్వడంతో జక్కన్న సినిమాకు కాల్షీట్స్ కేటాయించలేకపోయాడట. దీంతో సింహాద్రి సినిమాను వదులుకోవాల్సి వచ్చిందట. ఈ విషయాన్ని ప్రభాసే స్వయంగా ఓ సందర్భంలో బయట పెట్టారు. అయితే సింహాద్రి మిస్ అయినా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఛత్రపతి, బాహుబలి, బాహుబలి 2 సినిమాల్లో నటించాడు ప్రభాస్. ఛత్రపతి సినిమాతో స్టార్ హీరోల లిస్టులో చేరిపోయిన డార్లింగ్ బాహుబలి సినిమాలతో పాన్ ఇండియా సూపర్ స్టార్ గా మారిపోయాడు. ప్రస్తుతం అతను ది రాజాసాబ్ సినిమాలో నటిస్తున్నాడు. దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ హారర్ థ్రిల్లర్ కామెడీ ఈ ఏడాది ఆఖరున రిలీజ్ కానుంది.







## త్వరపడండి.. సీజన్ అయిపోయివచ్చింది..!

వర్షాకాలం అయిపోవచ్చింది. ఈ సీజన్‌లో మాత్రం దొరికే కొన్ని పండ్లు, కూరగాయలు ఇంకా కొద్ది రోజులు మాత్రమే మనకు లభిస్తాయి. అలాంటి కూరగాయలలో ఒకటి బోడ కాకరకాయ. దీనిని ఆగాకార కాయ అని కూడా పిలుస్తారు. బోడ కాకర, ఆగకర, బొంత కాకర పేరు ఏదైనా దీని టేస్ట్ మాత్రం అదిరిపోతుంది. బోడ కాకరకాయ ఇష్టపడని వారు ఉండరేమో. శాకాహారులే కాదు అందరూ ఇష్టం గా తినే ఈ కాయగూర పోషకాల గని. ఇమ్మ్యూనిటీ బూస్టర్. ఈ బోడ కాకరకాయలో అనేక పోషకాలున్నాయి. విటమిన్ బి12, విటమిన్ డి, కాల్షియం, జింక్, కాపర్, మెగ్నీషియం, ప్రోటీన్, ఫైబర్, ఇలా ఇందులో లేని విటమిన్ లేదంటే అతిశయోక్తి కాదు.బోడ కాకర తీసుకుంటే జుట్టు సమస్యలను కూడా దూరం చేస్తుంది. దొరికినన్నీ రోజులు మీరు బోడ కాకరకాయ తింటే మీకు జుట్టు రాలడం ఆగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. బోడ కాకరకాయలో ఉండే యాంటీ ఏజింగ్ ప్రాపర్టీస్ మీ చర్మాన్ని కాంతివంతం చేస్తాయి. ముడతలు పడకుండా ఆపడానికి సహాయం చేస్తాయి. షుగర్ పేషెంట్లకు చాలా మంచిది. బ్లడ్ లో చక్కర నిల్వలు తగ్గించడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వీలైతే తరచుగా ఆహారంలో భాగం చేసుకోండి

బీపీ వంటి దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారికి ఇది దివ్యౌషధం. ఈ సీజన్ లో తరచుగా తీసుకోవడం వల్ల బీపీ కంట్రోల్లో ఉంటుంది. అలానే ఇందులో ఉండే యాంటీ కాన్సర్ ఏజెంట్లు కాన్సర్ రాకుండా ఆపడానికి సహాయం చేస్తాయి. ఆగాకరకాయ మంచి ఇమ్మ్యూనిటీ బూస్టర్. మీకు రోగనిరోధక శక్తి పెంచడానికి ఉపయోగపడుతుంది. వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల భారిన పడకుండా కాపాడుతుంది.

(గమనిక: ఈ సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఆహారంలో ఏమైనా మార్పులు చేసే ముందు వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం తప్పనిసరి.)



## ప్రకృతి ఇచ్చిన వరం కాకర ఆకులు.. ఈ సమస్యకు దివ్య ఔషధం..

కాకరకాయ చేదుగా ఉంటుంది. అయితే ఇది ఔషధ గుణాలతో ప్రసిద్ధి చెందింది. ఇది చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దాని ఆకులు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. కాకరకాయతో పాటు దీని ఆకులు చాలా కాలంగా ఆయుర్వేదంలో వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగించబడుతున్నాయి. కాకరకాయ ఆకులు ఆకుపచ్చగా ఉంటాయి. అంచులు ముళ్ళు తరహాగా ఉంటాయి. చేదు రుచిని కలిగి ఉంటాయి. ఈ ఆకులు వివిధ రకాల పోషకాలను కలిగి ఉన్నాయి. వివిధ రకాల వ్యాధుల చికిత్సలో సహాయపడుతున్నాయి.మధుమేహాన్ని నియంత్రించడానికి కాకరకాయని వంటింటి చిట్కాలలో ఉపయోగిస్తారు. ఇది ఫైబర్, విటమిన్లు ఎ, సి సహా ఇతర పోషకాలకు మూలం. కానీ దీని ఆకులు కూడా ప్రయోజనకరం అని నిపుణులు చెబుతున్నారు.

నిపుణులు ఏమంటున్నారు? ఆయుర్వేద నిపుణుడు కిరణ్ గుప్తా కాకర ఆకుల ఆరోగ్య ప్రయోజనాల గురించి మాట్లాడుతూ.. కాకరకాయ ఆకులు మధుమేహాన్ని తగ్గించడంలో సహాయపడతాయని వివరించారు. వీటిల్లో ఇన్సులిన్ లాంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ కాకర ఆకుల రసం తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించబడతాయి. జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది. కాకరకాయ ఆకులను తీసుకోవడం వల్ల శరీరానికి ఐరెన్, ఫోలిక్ ఆమ్లం లభిస్తుంది. హిమోగ్లోబిన్‌ను పెంచడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. కాకరకాయ ఆకులను రసం తయారు చేసుకుని తాగడం లేదా పచ్చిగా నమలడం చేయాలి.కాకర ఆకుల రసాన్ని ఎలా చేసుకోవాలంటే 6 నుంచి 8 కాకరకాయ ఆకులను తీసుకుని బాగా కడిగి.. మిక్సీ గిన్నెలో వేసుకుని కొంచెం నీరు వేసి గ్రైండ్ చేసుకోవాలి. తర్వాతా ఈ రసాన్ని వడకట్టి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవాలి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో పాటు.. హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ప్రత్యామ్నాయంగా కాకరకాయ ఆకులను నీటితో శుభ్రం చేసుకుని పచ్చిగా నమలవచ్చు. అయితే మితంగా తీసుకోవాలి. అధిక పరిమాణంలో తీసుకోవడం వల్ల లో షుగర్ లేదా ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. గర్భిణీలు లేదా పాలిచ్చే మహిళలు వాటిని తీసుకునే ముందు నిపుణుడిని సంప్రదించాలి. రుచి చాలా చేదుగా అనిపిస్తుంటే.. తక్కువ పరిమాణంతో ప్రారంభించండి.

ఆరోగ్యంగా ఉండాలంటే తినే ఆహారం, జీవనశైలిపై శ్రద్ధ వహించడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ ఇంటి నివారణలు ప్రయోజనకరంగా ఉంటాయి. కాకరకాయ ఆకులు తీసుకునే ముందు నిపుణుడిని సంప్రదించండి. షుగర్ లెవెల్స్ ను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. తినే ఆహారంవిషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజూ కనీసం 30 నిమిషాలు నడవాలి. సున్నితమైన యోగా, ప్రాణాయామం, సాగదీయడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. డాక్టర్ సూచించిన మందులు లేదా ఇన్సులిన్‌ను సకాలంలో తీసుకోవడం కొనసాగించండి. ఒత్తిడి కూడా చక్కెర స్థాయిలను పెంచుతుంది. కనుక ఒత్తిడిని నియంత్రించుకోవాలి.

## మీ కారు మైలేజ్, పికప్ పెరుగుతుంది!


కారు డ్రైవ్ చేసేటప్పుడు కొన్ని మెలకువలు పాటించడం ద్వారా కారు మైలైజ్ తో పాటు పికప్ ను కూడా పెంచొచ్చు. తద్వారా తక్కువ ఇంధనంతో కారు బెటర్ గా పెర్ఫామ్ చేస్తుంది. ఫలితంగా పెట్రోల్ ఖర్చు, సర్వీస్ ఖర్చులు తగ్గుతాయి. అంతేకాదు కారులో ఉండే ఇంజిన్ పార్ట్స్ కూడా ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. మరి అలాంటి బెస్ట్ డ్రైవింగ్ టిప్స్ ఏంటో తెలుసుకుందామా?ఫ్యుయెల్ ఇలా..

చాలామంది కారులో పెట్రోల్/డీజిల్ కొట్టించేటప్పుడు ఫుల్ ట్యాంక్ చేయిస్తుంటారు. అయితే ఇది చాలా పొరపాటు అంటున్నారు నిపుణులు. కారు ఫుల్ ట్యాంక్ చేయించడం వల్ల ఫ్యుయెల్ పంప్ పై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. ఒకవేళ ఫ్యుయెల్ పంప్ పాడైతే దాన్ని రీప్లేస్ చేయడానికి రూ.10,000 నుంచి రూ. 20,000 వరకూ ఖర్చవుతుంది. కాబట్టి కారులో ఎప్పుడూ సగం ట్యాంక్ కంటే కొద్దిగా ఎక్కువ కొట్టించాలి. అలాగే ట్యాంక్ పూర్తిగా ఖాళీ అయ్యే వరకూ ఉంచకూడదు. లో ఫ్యుయెల్ ఇండికేటర్ రాగానే ఫ్యుయెల్ నింపాలి.

ఫ్యుయెల్ క్వాలిటీ

కారులో పెట్రోల్/డీజిల్ కొట్టించేముందు ఆ బంక్ లో నాణ్యమైన ఫ్యుయెల్ కొడుతున్నారా అన్నది చెక్ చేసుకోవాలి. ఒకవేళ కల్తీ ఇంధనం నింపితే అందులో ఉండే ధూళి లేదా నీరు కారణంగా ఇంజిన్ పాడవుతుంది. ఆయిల్ ఫిల్టర్, ఇంజెక్టర్లు మార్చుకోవాల్సి వస్తుంది. కాబట్టి, ఎప్పుడూ మీకు నమ్మదగిన పెట్రోల్ బంకుల్లోనే ఫ్యుయెల్ నింపండి.ఫ్యుయెల్ ఫిల్టర్ చెక్

ఫ్యుయెల్ ఫిల్టర్ అనేది కారులోని ఒక ముఖ్యమైన పార్ట్. ఇది ఇంధనంలోని ధూళి, తుప్పు, ఇతర కణాలు ఇంజిన్ లోకి వెళ్లకుండా ఫిల్టర్ చేస్తుంది. అయితే కొంత కాలానికి ఈ ఫిల్టర్ మురికి పట్టి మూసుకుపోతుంది. తద్వారా ఇంజిన్ కు అందే ఫ్యుయెల్ తగ్గుతుంది. అప్పుడు మైలేజ్ తగ్గుతుంది. కాబట్టి రెగ్యులర్ సర్వీసింగ్ సమయంలో ఫ్యుయెల్ ఫిల్టర్‌ను మారుస్తూ ఉండండి.



## 21 నిమిషాల్లో 100 పరుగులు.

క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి చర్చ వచ్చినప్పుడల్లా బంతుల ఆధారంగా సాధించిన సెంచరీలు మాత్రమే గుర్తుకు వస్తాయి. కానీ, టైం ఆధారంగా అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ చాపెల్ పేరు మీద ఉంది. చాపెల్ 1993లో ఒక ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో కేవలం 21 నిమిషాల్లోనే సెంచరీ బాది సంచలనం సృష్టించాడు. ఈ రికార్డు 32 సంవత్సరాల తర్వాత కూడా అజేయంగా నిలిచి ఉంది. లంకాషైర్ తరపున ఆడుతున్న చాపెల్ 1993 జూలై 15న గ్లామోర్గన్ పై ఈ అద్భుతాన్ని సాధించాడు.లంకాషైర్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి దిగినప్పుడు, చాపెల్ ఓపెనర్‌గా క్రీజ్‌లోకి వచ్చాడు. క్రీజ్‌లోకి అడుగుపెట్టిన వెంటనే అతను బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చాపెల్ కేవలం 21 నిమిషాల్లో, 27 బంతుల్లోనే సెంచరీని పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతని బ్యాట్ నుండి 10 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. సమయం పరంగా ఇది ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యంత వేగవంతమైన సెంచరీ.

అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన టమ్ మూడీ పేరు మీద ఉండేది. మూడీ 1990లో వార్విక్‌షైర్ పై గ్లామోర్గన్ తరపున ఆడుతూ కేవలం 26 నిమిషాల్లో సెంచరీ చేశాడు. చాపెల్, మూడీ రికార్డును బద్దలు కొట్టి కొత్త చరిత్ర సృష్టించాడు. తొలి ఇన్నింగ్స్‌లో లంకాషైర్ 310 పరుగులు చేసింది. సమాధానంగా, గ్లామోర్గన్ 303 పరుగులకు తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో లంకాషైర్‌కు కేవలం 7 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది.ఆ తర్వాత చాపెల్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో లంకాషైర్ కేవలం 12 ఓవర్లలోనే 235 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. గ్లామోర్గన్‌కు 243 పరుగుల లక్ష్యం లభించింది, దీనిని వారు కేవలం 52.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి సాధించారు. చాపెల్ తుఫాన్ సెంచరీ జట్టును గెలిపించలేకపోయినప్పటికీ, క్రికెట్ చరిత్రలో ఈ ఇన్నింగ్స్ శాశ్వతంగా నిలిచిపోయింది. గ్లెన్ చాపెల్ దేశీయ క్రికెట్ కెరీర్ అద్భుతంగా సాగింది. కానీ, అంతర్జాతీయ క్రికెట్‌లో అదృష్టం అతనితో లేదు. 2006లో అతను ఇంగ్లాండ్ తరపున వన్డే అరంగేట్రం చేశాడు, కానీ అదే మ్యాచ్‌లో గాయపడ్డాడు. కేవలం నాలుగు ఓవర్లు వేసిన తర్వాత అతన్ని మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు, ఆ తర్వాత అతనికి మళ్లీ ఇంగ్లాండ్ జట్టు జెర్సీ ధరించే అవకాశం రాలేదు.

32 సంవత్సరాల తర్వాత కూడా చాపెల్ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. నేటి వేగవంతమైన క్రికెట్, టీ20 యుగంలో కూడా ఇంత తక్కువ సమయంలో సెంచరీ సాధించిన ఆటగాడు మరెవరూ రాలేదు. అందుకే క్రికెట్ అభిమానులకు ఈ ఇన్నింగ్స్ ఒక లెజెండరీ కథ కంటే తక్కువ కాదు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..